# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 295 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | డిసెంబర్ | 5-12 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# రోశయ్య గారి సేవలు చిరస్మరణీయం



- రోశయ్య కారణంగానే ముఖ్యమంత్రులు ప్రశాంతంగా పనిచేసుకున్నారు
- 6 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం సాధారణమైన విషయం కాదు
- త్వరలో హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం
- ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్థికవేత్త, గొప్ప ప్రజానాయకుడు స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారి మూడో వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "రోశయ్య గారు 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి,



## నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

- తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు
- హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్

4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :హైదరాబాద్,

పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్?రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా -మిగతా 2 లో



## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

- సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం

4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :శ్రీహరికోట,

పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా -మిగతా 2 లో



## సంభాల్ టూర్ లో ఉత్కంఠ

- రాహుల్ ప్రియాంక జర్నీకి అడుగడుగునా ఆటంకం
- ఢిల్లీ సరిహద్దుల్లో భారీగా ట్రాఫిక్ జామ్
- రాజధాని నలుమూలల భద్రత కట్టుదిట్టం
- మీరాట్ ఎక్స్ప్రెస్ హైవేపై నిలిచిన వాహనాలు
- ఓ ప్రార్థన మందిరంలో సర్వే వద్దంటూ
- ఘర్షణలు అల్లర్లలో ఆరుగురు మృతి

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ లో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. -మిగతా 2 లో


# జాబ్ క్యాలెండర్ జాడ లేదు.



- కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుంది
- రేవంత్ సర్కార్ కు కేటీఆర్ హెచ్చరిక
- ఏడాది కాలంలో యువ వికాసం కాదు విలాపమే
- టిఆర్ఎస్ హయాంలోని జాబ్స్ తామే ఇచ్చినట్టు గొప్పలు
- కాంగ్రెస్ హయాంలో ఇచ్చింది కేవలం 12 వేల ఉద్యోగాలే
- ట్విట్టర్లో ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :హైదరాబాద్,

గతంలో కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేసన్లను కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో యువతకు లభించింది వికాసం కాదని విలాపమే అని అన్నారు. -మిగతా 2 లో




## హైడ్రా మరో కీలక నిర్ణయం

- ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరణ
- వచ్చే ఏడాది నుంచి ప్రారంభం

హైదరాబాద్,

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరగు కొత్త ఏడాదిలో ప్రతి సోమవారం -మిగతా 2 లో




## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్

- వీడిన ఉత్కంఠ..
- అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్
- నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం

4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :ముంబయి,

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. -మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

- ములుగు జిల్లాలో భారీ భూకంపం
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత
- తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం
- ఏపీ, తెలంగాణలో పలు జిల్లాలో కంపించిన భూమి
- మళ్లీ భూకంపం వచ్చే అవకాశం : నిపుణులు

4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :హైదరాబాద్,

బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది. -మిగతా 2 లో


## ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 ఇవ్వాల్సిందే

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకూ రూ.2500 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. గత 12 నెలల కాలానికి సంబంధించి లెక్కగట్టి బాకీపడ్డ రూ.30 వేలను మహిళల ఖాతాలో వేయాలని కోరారు. తెలంగాణ -మిగతా 2 లో



## ఢిల్లీలో మెరుగుపడుతున్న గాలిలో నాణ్యత

ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది

4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :న్యూఢిల్లీ,

గత కొన్ని రోజులుగా తీవ్ర వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఢిల్లీ వాసులకు కాస్త ఉపశమనం లభించింది. రాజధాని ప్రాంతంలో బుధవారం గాలి నాణ్యత కాస్త మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది. -మిగతా 2 లో

# రోశయ్య గారి సేవలు చిరస్మరణీయం

(మొదటి తరువాయి)

గవర్నర్ వంటి అనేక పదవులను నిర్వహించారు. ఆర్థిక నిపుణుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ముఖ్యమంత్రులకు రోశయ్య గారు కీలకంగా మద్దతుగా నిలిచారు. ఏ సమస్య వచ్చినా తన చతురతతో పరిష్కారం చూపి, ప్రభుత్వాన్ని కాపాడిన నాయకుడు. ఆయన వల్లే ముఖ్యమంత్రులు ప్రశాంతంగా పనిచేయగలిగారు. చట్టసభల్లో ఆయన వాదన, విషయావగాహన, చతురత అందరికీ ఆదర్శప్రాయమైనవి," అని ప్రశంసించారు. రోశయ్య గారు 16 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇది సాధారణమైన విషయం కాదని సీఎం రేవంత్ గారు గుర్తుచేశారు. "ఆయన ఆర్థిక నియంత్రణ, క్రమశిక్షణ, పార్టీ పట్ల నిబద్ధత రాజకీయాల్లో విలువల్ని నిలబెట్టాయి. పదవుల కోసం ఎప్పుడూ ప్రయత్నించకుండా, తన ప్రతిభతోనే అనేక పదవులను అందుకున్నారు. నేటి రాజకీయ నాయకులు ఆయన జీవనశైలిని ఆదర్శంగా తీసుకోవాలి," అని అన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య గారి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరిన ప్రతిపాదనను సీఎం స్వీకరించారు. "హైదరాబాద్‌లో మంచి ప్రదేశాన్ని గుర్తించి, నాలుగో





వర్ధంతి నాటికి విగ్రహం ఏర్పాటు చేస్తాం," అని హామీ ఇచ్చారు. అంతేకాక, తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్రను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, "ఆర్థికంగా రాష్ట్రం మరింతగా ఎదగాలంటే ఆర్యవైశు ్యల సహకారం అవసరం. వారు ముందుండి భాగస్వామ్యం వహించాలని కోరుకుంటున్నాం," అని పేర్కొన్నారు. కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు. రోశయ్య గారి జీవితం, సేవలపై వారు గౌరవం వ్యక్తం చేశారు. రోశయ్య గారి విలువల్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

(మొదటి తరువాయి)

పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్ధిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్?విత్?? 34, ఐటీ యాక్ట్? కింద కేసు నమోదు చేశారు.ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్?రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరపు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్షల కారణంగానే హరీశ్?రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్?ను ఏర్పాటు చేశానని హరీశ్?రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్?గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్?రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్?గౌడ్ వెల్లడించారు. అప్పటి నుంచి హరీశ్?రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్? చేశారని ఫిర్యాదులో వివరించారు.

# మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్

(మొదటి తరువాయి)

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు. అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్?నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్? భేటీ కానున్నారు. గర్నర్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్?డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిందే , ఎన్?సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫడ్నవీస్? ఈ మేరకు పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గాను బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో బీజేపీ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మహాయుతి కూటమి మొత్తంగా 230 స్థానాలు సొంతం చేసుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో కొన్నిరోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఆ చర్చలు కొలిక్కి వచ్చాయి. మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేయనుండటం ఇది మూడోసారి. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ– నాటి రాజకీయ పరిస్థితుల కారణంగా 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిందే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని పరిశీలకులుగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఎన్డీఏ నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం.

# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

(మొదటి తరువాయి)

కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది. 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్ కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్ కు 300కిలోమీటర్ల దూరంలోని మహరాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం . గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి.

## ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 ఇవ్వాల్సిందే

(మొదటి తరువాయి)

తల్లి రూపురేఖలు మార్చడం కాదు..మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినట్టు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల తెలంగాణ జాగృతి నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఒక్క ప్రాజెక్టులో కూడా చెంచెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే నాగార్జునసాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపి మన నీళ్లను మనకు తీసుకురావాలని సవాల్ విసిరారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లను తరలించుకుంటూ పోతుంటే సీఎం తనకేం పట్టనట్టు ఉంటున్నారని విమర్శించారు.

## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

(మొదటి తరువాయి)

వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా–3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్‌వీ–సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా–3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా–3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

## సంభాల్ టూర్ లో ఉత్కంఠ

(మొదటి తరువాయి)

ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. 'సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు. అక్కడికి వెళ్ళడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు. ఆయన్ని అడ్డుకోవడం సరికాదన్నారు.

## జాబ్ క్యాలెండర్ జాడ లేదు.

(మొదటి తరువాయి)

ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి యువతను నిలువునా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లుగా కాంగ్రెస్ పబ్లిసిటీ చేసుకుంటుందని కేటీఆర్ మండిపడ్డారు. 55, 143 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కాంగ్రెస్ బడాయి మాటలు చెబుతుందని విమర్శించారు. ఏడాదిలో కాంగ్రెస్ భర్తీ చేసింది కేవలం 12,527 ఉద్యోగాలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ నియమాక పత్రాలు ఇస్తూ గొప్పలు చెబుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు మరిచి.. నిరుద్యోగ యువతను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ కు అధోగతే అని హెచ్చరించారు. కాంగ్రెస్ యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని గుర్తు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ జాడ లేదు.. 2 లక్షల ఉద్యోగాల ఊసు లేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చింది 12,527 మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ ఇంకా 1,87,473 ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు బాకీ ఉందని వివరించారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధికారం వచ్చాక కూడా అబద్దాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. నిజం నిప్పులాంటిదని.. కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుందని స్పష్టం చేశారు. జాగో తెలంగాణ యువత అని పిలుపునిచ్చారు.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

బుద్ధభవన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోనున్నారు. చెరువులు, పార్కులు, నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు ఇవ్వొచ్చని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. నగరంలో చెరువుల సంరక్షణ కోసం కొంత మందికి ఇబ్బంది అయినా, కఠిన నిర్ణయాలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం (నవంబర్ 03) పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో మాట్లాడిన ఆయన, జియో సైన్స్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందని తెలిపారు. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు స్పెషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా చెరువులను గుర్తించి హైడ్రా వాటిని కాపాడుతుందని, దాని ద్వారానే ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నట్లు తెలిపారు. నాళాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువులో కలుస్తున్నాయని వివరించారు.

## ఢిల్లీలో మెరుగుపడుతున్న గాలిలో నాణ్యత

(మొదటి తరువాయి)

దీన్ని మోడరేట్ కేటగిరీ కింద సూచిస్తారు. కాగా, 20 రోజుల క్రితం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్‌ను తాకి ప్రమాదకర స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఈ వారం మరింత తగ్గుముఖం పట్టింది. ఆదివారం 285, సోమవారం 273గా నమోదైన ఏక్యూఐ లెవల్స్.. మంగళవారం 268 వద్ద నిలిచిన విషయం తెలిసిందే. ఇవాళ ఇంకాస్త మెరుగుపడటంతో రాజధాని వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరోవైపు ఢిల్లీలో ఇవాళ కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సీజన్ సగటు కంటే 2.5 డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ ఉదయం 8:30 గంటల సమయంలో ఢిల్లీలో తేమ స్థాయి 68 శాతంగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# వనపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆవుల చంద్రశేఖర్



**వనపర్తి,4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యువజన కాంగ్రెస్ వనపర్తి మండల అధ్యక్షుడిగా వనపర్తి జిల్లా చందాపూర్ గ్రామానికి చెందిన ఆవుల చంద్రశేఖర్ గెలుపొందారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన అత్యధిక (2218) ఓట్లు సాధించి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారని భారత యువజన కాంగ్రెస్ బుధవారం అధికారికంగా ప్రకటించింది. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు లభించిన ఓట్లు వారు పొందిన పోస్టుల వివరాలను బుధవారం యువజన కాంగ్రెస్ వెబ్సైట్లో ఉంచారు. గెలుపొందిన చంద్రశేఖర్ మాట్లాడుతూ తన గెలుపును కోరుతూ ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆవుల చంద్రశేఖర్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో పోలీసుల నాకబంది

**ఫామ్ హౌస్ లు, ఆటోలు, బైకులు, లాడ్జిలు, కిరాణా షాపులు తదితర ప్రాంతాల్లో తనిఖీలు**

**ఎసిపి రంగస్వామి ఆధ్వర్యంలో తనిఖీల్లో 5 మంది సిఐలు, 20మంది ఎస్సైలు, 80 మంది కానిస్టేబుల్స్**



**షాద్ నగర్, డిసెంబర్ 04(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
షాద్ నగర్ పోలీస్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో ఐదు మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, 80 మంది కానిస్టేబుల్స్ ప్రత్యేక బందోబస్తుతో ఫామ్ హౌస్ లు, కిరాణా షాపులు, లాడ్జిలతో పాటు ట్రాఫిక్ పోలీసులతో జాయింట్ ఆపరేషన్ లో వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు ఎసిపి రంగస్వామి మీడియాకు వెల్లడించారు. కిరాణా షాపుల్లో గుట్కా తదితర నిషేధిత సరుకులను పరిశీలించినట్లు ఎసిపి తెలిపారు. అదేవిధంగా లాడ్జిల్లో అసాఘిక శక్తులు స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం, అనుమానితులను వాకబు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ విభాగం పోలీసులతో జాయింట్ ఆపరేషన్ చర్యలతో ఆటోలు ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేసినట్లు ఎసిపి వివరించారు. ఇటీవల కాలంలో బ్యాంకులు ఇతర ప్రదేశాలలో అనుమానితులు సంచరిస్తూ నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని వారిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉంటూ ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు విధిగా తెలియజేయాలని సూచించారు. అంసాంఘీక శక్తులు ఎక్కడైనా తలదాచుకున్న ఫామ్ హౌస్ ల్లో ఇతర ప్రాంతాల్లో సంచరించినా వారి కదలికలు పోలీసులకు వెంటనే సమాచారం తెలియజేయాలని కోరారు.ఏసిపి రంగస్వామి స్థానిక సీఐ విజయకుమార్ తో కలిసి కమ్మదనం ఫార్మహౌజ్ లలో, వెంచర్ లలో స్థానిక సంగమేశ్వర లాడ్జి, రాయికల్ శివారులోని తోటబాయి ఫామ్ హౌస్ తదితర ప్రాంతాల్లో స్వయంగా తనఖీలు నిర్వహించారు..

# ఢిల్లీలో సోషల్ జస్టిస్ సదస్సుకు ఎంపీ వద్దిరాజు హాజరు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చట్టసభల్లో మహిళలతో పాటుగా బీసీ రిజర్వేషన్స్ అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్రమోడీ ఓబీసీకి చెందిన వారే అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఆలిండియా ఫెడరేషన్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యాన ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ లో 3వ జాతీయ సదస్సు జరిగింది. ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై,ఆ తర్వాత విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో ఓబీసీలు,ఇతర వర్గాల వారందరికి సముచిత గౌరవం దక్కిందని, సామాజిక న్యాయం లభించిందని చెప్పారు.అందుకు భిన్నమైన పాలన ఇప్పుడు తెలంగాణలో కొనసాగుతున్నదని, మంత్రివర్గంలో బీసీలు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లు మాత్రమే ఉన్నారన్నారు.కాంగ్రెస్ ఏడాది పాలన గడిచినా కూడా మంత్రిమండలిలో ఇంకా 6 ఖాళీలు అలాగే ఉండిపోయాయని, వీటిని మున్నూరుకాపు,యాదవ, ముదిరాజ్, ముస్లిం, లంబాడీలతో భర్తీ చేయకపోవడం తీవ్ర విచారకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు. మహిళా బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందినా కూడా జనగణన, కులగణన పూర్తై ఓబీసీ బిల్లు పాసైన తర్వాతే చట్టసభలలో మహిళలతో పాటుగా రిజర్వేషన్స్ అమలు కావలసి ఉంటుందని వివరించారు. సామాజిక న్యాయ సాధనకు, అన్ని రంగాలలో న్యాయమైన హక్కులు, వాటా దక్కించుకునేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడుతాయి. వీటిలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించడం, ఓబీసీలను మరింత సంఘటితం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచుతామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ - 6 అబద్ధాలు 66 మోసాలు ...

**ఖైరతాబాద్, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి ముఖ్య నాయకులతో కలసి సాగర్ సొసైటీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ గ్యరెంటీల గారడీ - 6 అబద్ధాలు 66 మోసాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యం అని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు కాదు - నయా వాంఛన వారోత్సవాలు చేయండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిన ఇప్పటివరకు వారు ఎన్నికల్ల మేనిఫెస్టోలో చెప్పిన 6 గ్యారెంటిలలో ఒకటి కూడ పూర్తిగా అమలు కానీ పరిస్థితి మహిళలకు మహాలక్ష్మి పేరుతో 2,500 రూపాయలకు అలాగే ఇంటింటికి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అన్నారు. గృహజ్యోతి పేరుతో 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అన్నారు, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం పేరుతో విద్యార్థులకు స్కూటీలు, స్కాలర్షిప్ మాట మాయం,ౖతులకు పెట్టుబడి సహాయం పెంపు డోఖా, చేయూత పేరుతో వృద్ధులకు 4,000 రూపాయలకు పింఛన్, వికలాంగులకు 6,000 రూపాయలకు పింఛన్ ఇప్పటివరకు అమలు కానీ పరిస్థితి అని అన్నారు. 11 సంవత్సరాల క్రితం ఇచ్చిన రేషన్ కార్డు ఇప్పటివరకు ప్రభుత్వం రేషన్ కార్డుల మాటే లేదు.నూతనంగా వివాహం చేసుకునే వధూవరులకు కళ్యాణ లక్ష్మి తోపాటు తులం బంగారం ఇస్తామని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా, గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పెళ్లి చేసుకున్న ప్రతి జంటకు పెళ్ళికానుక పేరుతో తులం బంగారం ఇచ్చాము. రైతుబంధు సహాయం 10వేల నుండి 15వేల వరకు



ఇస్తానన్నాని రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు 15,000 ఇస్తానన్నాడు రేవంత్ రెడ్డి,రైతు కూలీలకు ఇస్తా అన్న మాట ఏమైంది అని అన్నారు.నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి ఊసే లేదు కసిఆర్,కేటీఆర్,హరీష్ రావు మరియు కవిత మాట్లాడుతుంటే ప్రజలు తప్పు చేసి మమ్మల్ని ఓడగొట్టారు, ప్రజలు ఇప్పుడు చింతిస్తున్నారని అదే అహంకారం మాటలతో మాట్లాడుతున్నారు ఇలా మాట్లాడిన మాటలే... ప్రజలువాళ్ళనే ఇంట్లో కూర్చోబెట్టారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేసి, ప్రజలకు దూరంగా ఉంటూ ఫామౌజ్ రాజకీయాలు చేసింది నిజం కాదా అన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు ఒకటే అబద్దాలకోరు అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి విధానం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేస్తూ చైతన్యపరుస్తూన్నాం. మీడియా ద్వారా ప్రజా ఉద్యమాలు చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ గతంలో 58 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించి దేశం యొక్క సంపద కొల్లగొట్టి వాళ్ళ యొక్క ఆస్తులను పెంచుకున్నారు. కుటుంబ పరిపాలన సాగిస్తూ దేశం మొత్తం కూడా కుటుంబ పరిపాలన ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీ తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో కుటుంబ పాలన ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పార్టీలను కూకటి వేళ్ళతో పెకిలించాలని ప్రజలు చూస్తున్నారు. గెలిచిన ఓడిన గెలుపు గురించి భారతీయ జనతా పార్టీ పనిచేయదు ఒక సేవాభావంతో మాత్రమే పని చేస్తుంది సేవ చేసిన వాళ్లను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన నిదర్శనం పేద ప్రజల కోసం 5 కేజీల రేషన్ బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కావచ్చు, ఉజ్వల గ్యాస్ కలెక్షన్ కావచ్చు, ఆయుష్మాన్ భారత్ కింద 5లక్షల వరకు కార్పొరేట్ వైద్యం చేయించుకునే అవకాశం నరేంద్రమోడీ గారు పేదల కల్పించారు.నరేంద్రమోడీ గారు రైతు పక్షపాతి రైతు సాయం సంవత్సరానికి 6,000 రూపాయలు ఇస్తున్నారు, రైతుల ఎరువులకు ఎకరానికి 18 కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది.తెలంగాణలో మాత్రం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను ఆ సంక్షేమ పథకాలను ఆధారితమైన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

# కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం





**కల్వకుర్తి, డిసెంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈరోజు కల్వకుర్తి పట్టణ పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు 14 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి హాజరయ్యారు. కల్వకుర్తి మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన ఈ సభకు కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణలో వాస్తవాలు మాట్లాడాలి, మన నమ్మకమే మన పెట్టుబడి అని పేర్కొన్నారు.మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి మాట్లాడుతూ, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన వావిళ్ళ ఉమా మనీలా రైతుల అభివృద్ధికి కృషి చేయాలని, ఇంకా 50 శాతం రుణమాఫీ జరగలేదని తెలిపారు. పర్వత్ రెడ్డి, 4 మండలాలకు సాగునీరు అందించడంలో కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి చేశారని వివరించారు.వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి మంచి రోజులు వచ్చాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని అన్నారు.కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని, ప్రతి ఒక్క కార్యకర్తను అక్కున చేర్చుకోవాలని పిలుపునిచ్చారు.వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు.నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ, ఉమా మనిషా తన పట్టుదలతో మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నిక కావడం శుభ పరిణామమని వెల్లడించారు.ల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, వావిళ్ళ ఉమా మనిషా చైర్మన్ పదవి రావడం పట్ల కల్వకుర్తి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారని, సంజీవ్ కుమార్ రైతులకు అండగా ఉంటారని అన్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన దేశినేని పండితులు మాట్లాడుతూ, రైతులకు సహకారాలు అందిస్తానని, గిట్టుబాటు ధరలు కల్పిస్తానని వివరించారు.వావిళ్ళ ఉమా మనీలా మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చైర్మన్గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్లప్పుడూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కొయ్యల పుల్లయ్య, రసీదు, హామీదు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పరువు హత్యలు, హత్యాచారాలపై పోరాడాలి

**వనపర్తి,4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రాష్ట్రంలో పరువు హత్యలు, హత్యాచారాలపై పోరాడాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీతలు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి ఆఫీస్ లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ మృతి సందర్భంగాసంతాప సమావేశం నిర్వహించారు. బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇబ్రహీంపట్నం పరిధిలోని రాయపూర్ లో పోలీస్ కానిస్టేబుల్ కొంగర నాగమణి కులాంతర వివాహం చేసుకుందని పరువు పేరుతో సొంత తమ్ముడు హత్య చేయటం దుర్మార్గమని ఖండించారు. కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కులాంత వివాహం చేసుకున్న కూతుళ్లను




కుటుంబ సభ్యులు దారుణంగా చంపేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు బాలికలపై హత్యలు అత్యాచారాలు పెరిగిపోయాయని కేసులు నమోదవుతున్న శిక్షలు మాత్రం పడటం లేదన్నారు. అందువల్ల నే మహిళలపై నేరాలు తగ్గటం లేదన్నారు. అందువల్ల మహిళా నేరాలు తగ్గటం లేదన్నారు. బలమైన సాక్షాలతో నేరస్తులకు శిక్షలు పడేవిధంగా పోలీసులు కృషి చేయాలన్నారు. కుటుంబంలో ఆడపిల్లల పట్ల వివక్ష పోవాలన్నారు. వారి ఎదగటానికి అవకాశాలు కల్పించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం సీట్లు ఇవ్వాలన్నారు. చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్లు షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై పోరాడేందుకు మహిళా శక్తిని సంఘటితం చేయాలన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష సిపిఐ నాయకులు రమేష్, శ్రీరామ్, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేద ప్రజల సంక్షేమం





-గోదాం ప్రారంభోత్సవం


-అంగన్వాడి సెంటర్ కు భూమి పూజ

-ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**వనపర్తి,4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు సంక్షేమం అభ్యున్నతి సాధ్యమవుతుంది ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు మదనాపురం మండల పరిధిలోని అజ్జకోలు గ్రామంలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పర్యటించారు అనంతరం గ్రామంలో నూతన గోదాము మరియు అంగన్వాడి సెంటర్ లు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సుదర్శన్ గౌడ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మరియు ఆర్థిక సహాయం అందించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే పనిలోనే ఉన్నదని ఎవరు కూడా అధైర్య పడకుండా పార్టీలో కొనసాగాలని రానున్న రోజుల్లో అన్ని మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్యే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సన్నాలకు 500 చొప్పున ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ కే చెందుతుందని ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ తెలిపారు. రైతులకు ఎప్పటికప్పుడు ఆర్థిక సహాయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అందుతాయని జిఎంఆర్ అన్నారు. ఆరు గ్యారెంటీలు ప్రతి ఇంటికి తప్పక అందుతాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రతి కార్యకర్తను పరామర్శిస్తూ స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్రహం లింకన్ ఎంపీడీవో ప్రసన్నకుమారి అగ్రికల్చర్ ఏఈఓ సింధుజ మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి చర్లపల్లి శేఖర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి వెంకట్ నారాయణ శరత్ రెడ్డి సాయిబాబా నాగన్న యాదవ్ వడ్డె రాములు వాకిటి సత్యం రాములు గౌడ్ గొల్ల శ్రీను రాజారెడ్డి మహదేవన్ గౌడ్ మనివర్ధన్ శ్రీధర్ రెడ్డి విజయ్ శ్రావణ్ సురేష్ తోకలి రవి కావాలి రాజు బడికిని మహేందర్ దేవేందర్ రామస్వామి మరియు అజ్జకొల్లు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా విజయోత్సవాలు ఏడాది ప్రజాపాలనకు తార్కాణం!.

-రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస రావు



**దిల్ సుఖ్ నగర్,4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుతీరి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా తొమ్మిది రోజులపాటు అనగా డిసెంబర్ 1 నుండి 9 వరకు జరుపుతున్న ప్రజాపాలన విజయోత్సవాలు కాంగ్రెస్ ఏడాది పాలనకు తార్కాణమని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం నాడు ఆయన మా ప్రతినిధితో మాట్లాడుతూ పెద్దపల్లిలో యువతతో సీఎం రేవంత్ రెడ్డి సభ, గ్రూపు నాలుగు అభ్యర్థుల నియామక పత్రాలు, 26 నియోజకవర్గాలలో గురుకులాల ప్రారంభానికి శ్రీకారం, గోషామహల్ ఉస్మానియా ఆసుపత్రికి భూమి పూజ, కేబీఆర్ పార్కు చుట్టూ కూడళ్ల అభివృద్ధి, దామరచర్ల లో విద్యుత్ కేంద్ర ప్రారంభం ఇవన్నీ ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలని కితాబు ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాలలో భవనాల పనులు మొదలయ్యాయని, మరో 28 నియోజకవర్గాల పరిధిలో సమీకృత గురుకులాలను ప్రభుత్వం మంజూరు చేసి వాటిని ప్రారంభం చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతలో ఉన్న క్రీడా ఆసక్తిని వెలికి తీయడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహిస్తుందని, వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 16 కొత్త నర్సింగ్ కళాశాలలతో పాటు 22మెడికల్ కాలేజీలు నెలకొల్పడం ఒక రికార్డు అని అన్నారు. సమాజంలో చిన్న చూపు చూడబడుతున్న ట్రాన్స్ జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు జిల్లాకు ఒక ట్రాన్స్ జెండర్ క్లినిక్ ఏర్పాటు చేయడం గతంలో ఏ ప్రభుత్వానికి రాని ఆలోచన కాంగ్రెస్ పార్టీకి రావడం అభినందనీయమని అన్నారు. హైదరాబాదులో ట్రాఫిక్ నియంత్రణ లో పాల్గొనందుకు వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్ లను నియమించాలని ఆలోచన కొత్త అడుగు అని అన్నారు. నగరానికి తలమానికమైన ఆరాంఘర్- నుండి జూ పార్క్ వరకు ఫ్లైఓవర్ ప్రారంభం ఇటీవల నిర్మాణం పూర్తి అయిన 6 మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ప్రారంభించడం కె.బీ.ఆర్ పార్కు సమీపంలో ప్లై ఓవర్ అండర్ పాసులతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేసేందుకు 826 కోట్ల భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం ఇవన్నీ కేవలం ఒక సంవత్సరంలో సాధ్యమయ్యే పనులు కాకపోయినా పట్టుపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగడం గతంలో పాలనను వదిలివేసిన పాలకులకు ఇది ఒక గుణపాఠం అని అన్నారు. యాదగిరిగుట్ట రహదారిలో ఘట్కేసర్ బాలికలకు ప్రభుత్వ ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు అభినందనీయమని మల్లేపల్లి మేడ్చల్ నల్గొండ ఏ.టీ.సీ.లను ప్రారంభించేందుకు రంగం సిద్ధం అయ్యిందని దామరచర్ల లోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ 800 మెగావాట్ల యూనిట్లను జాతికి అంకితం చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజాసేవకు తార్కాణమని అన్నారు. రాష్ట్రంలో 237 సబ్ స్టేషన్ లో ఏర్పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో తరగతుల ప్రారంభం కొత్తగా తలపెట్టిన స్పోర్ట్స్ యూనివర్సిటీకి పూజ ఐటీ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏ.ఐ.సి.టి. ఏర్పాట్లతో పాటు పలు ఒప్పందాలు చేసుకోవడం విజయోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు కళాశాలలో వ్యాసరచన పోటీలు అన్ని స్థాయిల లో ఈ విజయోత్స వాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం వారిలో నూతన ఉత్సాహం పెల్లు బుకుతుందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అల్లావుద్దీన్ అద్భుతదీపంలా రాష్ట్రం మారాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు విషం చిమ్మడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి నాయకులు అధికారం కోల్పోయిన బాధలో ఏదో మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని గతంలో కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి ప్రాజెక్టులను రీ డిజైన్ చేసిన చరిత్ర భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానిదని రైతులకు నిరంతరాయంగా నీరు అందిస్తున్న ఎస్సారెస్పీ ఎల్లంపల్లి మిడ్ మానేరు ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులను నిర్మించి వాటిని ఆధునిక దేవాలయాలు అని పిలిచిన ఘనత జవహర్ లాల్ నెహ్రూ లాంటి వారికి దక్కుతుందని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నేతృత్వంలో నవంబర్ 30వ తేదీన మహబూబ్నగర్ జిల్లాలో "రైతు పండుగ "నిర్వహించి రెండు లక్షల రుణమాఫీ 22 ,22, 067 మందికి 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం ఒక చరిత్ర అని, ఒకే సంవత్సరంలో వ్యవసాయ భూమికి 54,280 కోట్లు ఖర్చు చేసిన ఏకైక రైతు ప్రభుత్వం తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రగతి పదం, సకల జనహితం, మన ప్రజా ప్రభుత్వం అని శ్రీనివాసరావు అన్నారు.

# బొటానికల్ గార్డెన్‌లో వర్చువల్ వైల్డ్‌లైఫ్ సఫారీని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్‌లోని బొటానికల్ గార్డెన్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఎంతో ఆసక్తిగా ఉన్నారు. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో సైమాక్స్ ఇన్ఫోటైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ సంచలనాత్మక ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేసింది. అడ్వాన్స్‌డ్ వర్చువల్ రియాలిటీ (వి ఆర్) మరియు ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏ ఆర్) టెక్నాలజీ ద్వారా ఎకో-టూరిజం మరియు వన్యప్రాణుల అన్వేషణను పునర్నిర్వచించటానికి ఈ ప్రాజెక్ట్ సెట్ చేయబడింది అని సాయి సీఈఓ గౌరీ శంకర్ మామిడి తెలిపారు.వర్చువల్ వైల్డ్‌లైఫ్ సఫారి విద్య మరియు వినోదాన్ని వినూత్న మార్గాల్లో విలీనం చేసే లీనమయ్యే అనుభవాల శ్రేణిని అందిస్తుంది. సందర్శకులు నిజ జీవితంలో వన్యప్రాణుల ఎన్‌కౌంటర్‌లను అనుకరించే వర్చువల్ సఫారీని ప్రారంభించవచ్చు లేదా రాత్రిపూట వన్యప్రాణుల కార్యకలాపాలను సురక్షితమైన మరియు ఉత్కంఠభరితమైన సంగ్రహావలోకనం అందించే ఉత్తేజకరమైన వీఆర్ నైట్ సఫారీని పరిశోధించవచ్చు. వీఆర్ అక్వేరియం అసమానమైన వాస్తవికతతో శక్తివంతమైన నీటి అడుగున ప్రపంచాన్ని అన్వేషించమని సందర్శకులను ఆహ్వానిస్తుంది, అయితే వీఆర్ స్పేస్ టూరిజం ఫీచర్ వారిని అంతరిక్షంలోకి అద్భుతాలను చూసేందుకు భూమిని దాటి ఉల్లాసకరమైన ప్రయాణాన్ని తీసుకువెళు తుంది.సాహసానికి జోడిస్తూ, సందర్శకులు వీఆర్ ఫిషింగ్ మరియు వీఆర్ కయాకింగ్ వంటి కార్యక్రమాలను సుందరమైన వర్చువల్ సెట్టింగ్‌లలో ఆనందించవచ్చు, అన్ని వయసుల వారికి థ్రిల్లింగ్ ఎస్కేప్‌లను అందిస్తారు. ఏఆర్ జూ ఆగ్మెంటెడ్ రియాలిటీ జంతువులతో ప్రత్యక్ష పరస్పర చర్యను ప్రారంభిస్తుంది, విద్య మరియు వినోదం యొక్క ప్రత్యేక సమ్మేళనాన్ని సృష్టిస్తుంది. అదనంగా, ఏ ఆర్ సైక్లింగ్ టెక్నాలజీ అవుట్‌డోర్‌లో కలిసే మెరుగైన ప్రకృతి ట్రయల్ అనుభవాన్ని అందిస్తుంది.ప్రారంభోత్సవంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి వినోద అనుభవాన్ని అందిస్తూ పర్యాటకం మరియు పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడంలో ఈ చొరవ పరివర్తనాత్మక ముందడుగు అని కొనియాడారు. బొటానికల్ గార్డెన్‌లోని వర్చువల్ వైల్డ్‌లైఫ్ సఫారీ ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంది.

# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనపై అవగాహన



**ఆమనగల్, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) మేనేజర్ తిరుపతి ప్రజలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం మండలంలోని మంగళపల్లి మరియు గౌరీపల్లి గ్రామాల్లో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.తిరుపతి మాట్లాడుతూ, "ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రతి సంవత్సరానికి రూ. 20 చెల్లించి, రెండు లక్షల ప్రమాద బీమా పొందే అవకాశం కల్పిస్తుంది. 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వారు ఈ బీమాకు అర్హులు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజనలో 18 నుండి 50 సంవత్సరాల వారు, సంవత్సరానికి రూ. 436 చెల్లించి రెండు లక్షల జీవిత బీమా పొందవచ్చు" అని వివరించారు.ఇతర వినియోగదారులకి ఫిషింగ్ కాల్స్ మరియు ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. "బ్యాంకు నుంచి ఎప్పుడూ ఓటీపీలు లేదా సివివి నెంబర్లు అడగరు. అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు 1930 నెంబరుకు కాల్ చేయాలి" అని అన్నారు.సైబర్ మోసాలపై అవగాహనసైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కౌన్సిలర్లు ఊరడి మహేష్, వి. జగదీశ్ తెలిపారు. "సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యమే. సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాల వివరాలు లేదా ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దు" అని సూచించారు. ఎస్బిఐ సహకారంతో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 95 మంది చిన్నారులకు ఉచిత గుండె పరీక్షలు



**హైదరాబాద్, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆర్బీఎస్కే - డీఈఐసి కేంద్రం మరియు అపోలో ఆస్పత్రి సంయుక్తంగా బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్. వి. కరన్ ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 95 మంది చిన్నారులకు గుండె పరీక్షలు నిర్వహించగా, 42 మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. మిగిలిన 53 కేసుల్లో చిన్నారులకు అవసరమైన మెడిసన్లు అందించారు.అపోలో ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ అమల్ గుప్తా పలు రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 2- డీ ఎకో పరీక్షలు చేశారు. సర్జరీ అవసరమైన చిన్నారులకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డా. జి. సుధీరా, రంగారెడ్డి జిల్లా డీఎం&హెచ్ఓ డా. వెంకటేశ్వర్లు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. అనురాగిణి, జిల్లా టీకాల అధికారి డా. షీబా, అపోలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. అబ్దుల్ వాసే, సి.టీ సర్జన్ డా. సునీల్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఆర్బీఎస్కే - డీఈఐసి వైద్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ గిరిజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్ ప్రేమ్ కుమార్

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రేమ్ కుమార్



**కొత్తూరు,డిసెంబర్ 04(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యువజన కాంగ్రెస్ గిరిజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు మండలం ఇనుముల నర్వ గ్రామానికి చెందిన ఎల్ ప్రేమ్ కుమార్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ కార్యకర్తగా సేవలు అందించిన ప్రేమ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో యువజన కాంగ్రెస్ గిరిజన విభాగంలో పోటీ చేయడం జరిగిందని తెలిపారు. తన రాజకీయ ఉన్నతికి సహకరించిన ఎమ్మెల్యే శంకర్ కు ప్రేమ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ జక్కిడి, నాగేందర్ రెడ్డి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## 'అతి హెచ్చరిక' కేటగిరీలోకి ప్యాకేజ్డ్ త్రాగునీరు, మినరల్ వాటర్ -ఎఫ్ఎస్ఎస్ఏఐ




**న్యూఢిల్లీ,4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ప్యాకేజ్డ్ త్రాగునీరు, మినరల్ వాటర్ ను 'అతి హెచ్చరిక' ఫుడ్ కేటగిరీగా పునర్వర్గీకరించినట్లు భారత ఆహార భద్రతా మరియు ప్రామాణికత ప్రాధికారము (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రకటించింది. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుంది. ఈ కేటగిరీలోకి వచ్చే కేంద్ర లైసెన్సుదారులు ప్రత్యేకంగా సంవత్సరం పొడవునా మూడవ పక్ష భద్రతా సానుకూల పరిశీలనలకు పాలుపడాల్సి ఉంటుంది.ఎఫ్ఎస్ఎస్ఏఐ ఇటీవల ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ప్రొహిబిషన్ అండ్ రిస్ట్రిక్షన్స్ ఆన్ సేల్స్) రెగ్యులేషన్స్, 2011లో సవరణలు చేసిన తరువాత ఈ పునర్వర్గీకరణ జరిగింది. గతంలో కొన్ని ఆహార ఉత్పత్తులకు తప్పనిసరి బీఐఎస్ సర్టిఫికేషన్ అవసరం ఉండేది. "ప్యాకేజ్డ్ నీరు పరిశ్రమలో వినియోగదారు భద్రతను బలోపేతం చేయడమే ఈ పునర్వర్గీకరణ లక్ష్యమని," ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రకటించింది.ప్రస్తుత ఆదేశాల్లో పేర్కొనబడినట్లు, "ప్యాకేజ్డ్ త్రాగునీరు మరియు మినరల్ వాటర్ (వెదురు BIS సర్టిఫికేషన్ తప్పనిసరి) 'అతి హెచ్చరిక' ఫుడ్ కేటగిరీల్లోకి పునర్వర్గీకరించబడినట్లు నిర్ణయించబడింది. బీఐఎస్ సర్టిఫికేషన్ తప్పనిసరైన ఇతర ఆహార ఉత్పత్తులు ఇప్పటికే 'అతి హెచ్చరిక' కేటగిరీగా గుర్తించబడినవి."“అధికారికంగా లైసెన్సుదారులు, నూతన పునర్వర్గీకరణ ప్రకారం, ప్రతి సంవత్సరం ఎఫ్ఎస్-ఎస్ఏఐ గుర్తించిన మూడవ పక్ష భద్రతా పరిశీలన సంస్థ ద్వారా ఆడిట్ చేయించుకోవాల్సిన అవసరం ఉందని," ఆదేశాలు సూచిస్తున్నాయి. ఇందులో ప్యాకేజ్డ్ త్రాగునీరు, మినరల్ వాటర్ కూడా కలుస్తాయని తెలిపింది.

# పదేళ్లలో రూ. 8 లక్షల కోట్ల అప్పులు









-మంత్రి జూపల్లి

**ఆమనగల్లు, 4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, గత పదేళ్లలో తెలంగాణ అప్పులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. 64 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొన్నారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలుగా యాట గీత, ఉపాధ్యక్షులుగా గూడూరు భాస్కర్ రెడ్డిలతో పాటు 12 మంది సభ్యులతో జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఒక సభ్యుడు గైర్హాజరయ్యారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అర్హత ఉన్న కుటుంబానికి రూ. 2లక్షల రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబాన్ని విమర్శించే హక్కు ఏ నాయకుడికి లేదని అన్నారు. ప్రభుత్వాన్ని పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బిక్య నాయక్, రవికాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, మండలాల అధ్యక్షులు జగన్, బిచ్య నాయక్, కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందూ వ్యతిరేక హింసపై బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చ

**లండన్, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలపై బ్రిటన్ పార్లమెంట్‌లో సోమవారం కీలక చర్చ జరిగింది. ఈ హింసాత్మక సంఘటనలపై బ్రిటన్‌లోని హిందూ సమాజం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా ఆయిల్స్‌బరీ హిందూ కమ్యూనిటీ దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పార్లమెంట్‌లో ఈ సమస్యను ప్రస్తావించాలని తమ స్థానిక ఎంపీకి విజ్ఞప్తి చేశారు.ఈ అంశాన్ని పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావడమే కాకుండా, ఆయిల్స్‌బరీ నియోజకవర్గానికి చెందిన ప్రతినిధి, ఎంపీ కేథరిన్ వెస్ట్ గారిని ప్రశ్నించారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందూ సమాజంపై జరుగుతున్న దాడులను నివారించేందుకు, ఈ హింసకు పాల్పడుతున్నవారిని శిక్షించేందుకు బ్రిటన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ఆమెను అడిగారు.ప్రతిపక్ష సభ్యుడిగా చర్చలో పాల్గొన్న ఆయిల్స్‌బరీ ఎంపీ, బంగ్లాదేశ్‌లో హింస కారణంగా హిందూ మైనారిటీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. దేవాలయాలపై దాడులు, హిందూ కుటుంబాల ఆస్తుల లూటీ, పూజారులపై హింసాత్మక చర్యలు జరిగిన ఘటనలు ఆందోళన కలిగించాయని పేర్కొన్నారు. ఈ దాడుల వల్ల బంగ్లాదేశ్ మైనారిటీల భద్రత ప్రమాదంలో పడిందని, హిందూ సమాజంపై తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ఇక, ఈ ప్రశ్నకు స్పందించిన మంత్రి కేథరిన్ వెస్ట్ గారు, బ్రిటన్ మానవ హక్కుల పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రతకు కట్టుబడి ఉందని తెలిపారు. హింసకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు.గత కొన్ని నెలలుగా బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు పెరుగుతున్నాయి. దేవాలయాల ధ్వంసం, ఆస్తుల స్వాధీనాలు, వ్యక్తుల హత్యలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితులపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. బ్రిటన్‌లోని హిందూ కమ్యూనిటీ కూడా ఈ అంశంపై తమ అసంతృప్తిని, ఆందోళనను ప్రదర్శిస్తోంది.ఈ చర్చ బ్రిటన్ పార్లమెంట్‌ను మత స్వేచ్ఛ, మైనారిటీల హక్కుల పరిరక్షణ వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారించేలా చేసింది. బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీలకు భద్రతను మెరుగుపరచడంలో తమ పాత్ర కీలకమని, మత స్వేచ్ఛను పరిరక్షించేందుకు అంతర్జాతీయంగా బ్రిటన్ గట్టిగా ప్రయత్నించాల్సిన అవసరముందని పలువురు ఎంపీలు అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌లో హింసను ప్రేరేపిస్తున్నవారిని కఠినంగా శిక్షించడంలో పాటు, మైనారిటీల హక్కులు రక్షించే చర్యలు వెంటనే తీసుకోవాలని బ్రిటన్‌లోని హిందూ సమాజం డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్లను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని, అంతర్జాతీయ వేదికలపై మద్దతుగా నిలవాలని పార్లమెంట్ సభ్యులు పిలుపునిచ్చారు.

## పూజలు పుట్టినరోజు వేడుకలలో నిరంజనరెడ్డి



**వనపర్తి,4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** బుధవారము పలు అయ్యప్ప పూజలలోనూ చిన్నారుల పుట్టినరోజు వేడుకల్లోనూ పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.కౌన్సిలర్ ఉంగ్లమ్. అలేఖ్య తిరుమల్ స్వామి స్వగృహంలో ముత్తుకృష్ణ గురుస్వామి ఆధ్వర్యములో గణపతి హెూమం, అయ్యప్ప స్వామీ పటంపూజ,స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.ఇట్టి పూజలోమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొనీ స్వామి వారి అశీషులు తీసుకుని ముత్తుకృష్ణ గురుస్వామి తీర్థప్రసాదాలు అందజేయగా తిరుమల్ నిరంజన్ రెడ్డినీ శాలువాతో సన్మానించారు.అనంతరం మాజీ మంత్రి పెద్ద మందడి మండలం, జంగమాయపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ యస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ నందిపేట శ్రీనివాసులు యాదవ్ కుమారుడు దినేష్ యాదవ్ చిన్నారి మిథున్ పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినారు.ఈ సందర్భంగా అయన వెంట శ్రీధర్, భీచుపల్లి, నందిమల్ల అశోక్ గురుస్వాములు,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్ , బలిజపల్లి గ్రామ బీ ఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, నాయకులు, నాగేంద్ర లక్ష్మయ్య, యాదగిరి , నాగరాజు , యధి , తదితరులు పాల్గొన్నారు.

## కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవలేని నీవా మా నాయకులైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను అనేది....

### -నోరు అదుపులో పెట్టుకో భూపతి రెడ్డి : బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రజాపాలన విజయోత్సవాలలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు పై కాంగ్రెస్ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో ప్రజల మన్ననలు పొందిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను విమర్శించే అర్హత భూపతి రెడ్డికి లేదని, ఆయన పైరవీల రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అని, కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన చరిత్రనిది అని అన్నారు.భూపతి రెడ్డి 2019 పార్లమెంట్ ఎన్నికలలో రేవంత్ రెడ్డి పోటీకి నిలబడినప్పుడు తన ఆఫీసును పార్టీ కార్యాలయానికి ఇవ్వకుండా తప్పించుకున్నారని, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేసే హక్కు లేదని, క్షమాపణలు కోరుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన వారోత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ డా. శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా, నియోజకవర్గ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించి నూతన దుస్తులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేశ్, రాష్ట్ర ఓబిసి సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వరమ్మ-ఐలయ్య గౌడ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ చారి, దస్తగిర్ ఖాన్, ఆంజనేయులు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువుల పై దాడులు అరికట్టాలి




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణ కోసం బిజెపి హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇంద్రా పార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్‌లో సంఘీభావ సభ నిర్వహించారు. ఈ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరియు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, పండు, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సభలో పాల్గొన్నవారంతా హిందువుల హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘీభావం వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలకు మేలు, ఎమ్మెల్యే మెగా రెడి

**వనపర్తి,4 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధమ ప్రాధాన్యం అని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జరుగుతున్న ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా బుధవారం ఖిలా ఘనపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి పేదల పక్షాన ఉండి అనేక పథకాలను రూపొందించిందనీ , రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన వాగ్దానాలను ఒకటొకటి నెరవేరుస్తూ వస్తున్నారని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకే ప్రతి నెల 6వేల కోట్ల దాకా వడ్డీ కడుతున్నామని, ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికిని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఇంటింటికి కరెంటు , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాలను అమలుపరుస్తున్నామని, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీని చేశామన్నారు. రైతు బీమా ను అమలు



చేస్తున్నామన్నారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా కూడా ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖిల్లా గణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అటవీశాఖ వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని రోడ్డు మీద తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహరాజ్ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అప్పారెడ్డిపల్లి గ్రామంలో బీసీల ప్లాట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. సల్కలాపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం నాకు శంకుస్థాపన చేశారు. దొంతికుంట తండా లో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ భవనం కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సాయి చరణ్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మురళీధర్ రెడ్డి, రాజు, మాజీ జెడ్పిటిసి విజయకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, కృష్ణయ్య యాదవ్, పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలు సడలించి తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**-ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఖాసిం డిమాండ్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కొణిజర్ల: నిబంధనలను సడలించి తడిసిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విక్రయించేందుకు కలాల్లో ఆర పోసిన ధాన్యం రెండు రోజుల క్రితం కురిసిన తుఫాన్ వర్షానికి తడిసిపోయింది.సింగరాయపాలెం సిద్ధిక్ నగర్ గుబ్బగుర్తి గ్రామాలలో బుధవారం పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పెట్టుబడి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.నిబంధనల పేరుతో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేయడం వల్ల రైతులకు యువర్ నష్టం



వాటిల్లిందన్నారు.రైతు ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.నిబంధనలతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యం మొత్తాన్ని కింటా ?3000 కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండించినప్పటికీ కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం విచారకరమన్నారు. కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వలన ధాన్యం తడిసిపోయిందన్నారు.రైతులు పండించిన పంట ఆరబోసుకునేందుకు గ్రామాల్లో కనీసం వసతి సౌకర్యాలు లేవన్నారు.లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని చెప్పే ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలో కూడా కనీసం 100 బస్తాలు కొనుగోలు చేసిన దాఖలాలు లేవు అన్నారు.జిల్లా ఉన్నతాధికార స్పందించి వెంటనే కొనుగోళ్లలో వేగం పెంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు అలవాల శ్రీను.కంకణాల రామ నరసయ్య. కొత్తపల్లి సత్యనారాయణ. కంకణాల లక్ష్మి కంకణాల బాబు తది తరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయి







**-జిల్లా జడ్జి రమేష్ బాబు**

**వరంగల్ ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):** మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయని జిల్లా జడ్జి రమేష్ బాబు అన్నారు.అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు హన్మకొండ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో దివ్యాంగుల వారోత్సవాలలో సెలబ్రేషన్స్ లో భాగంగా బుధవారం హన్మకొండలోని స్పందన మనో వికాస కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లల హక్కుల కోసం అవగాహన,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేశారు.పిల్లలు డాన్సులు,పాటలు పాడి అతిధులను అలరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి రమేష్ బాబు,విశిష్ట అతిథిగా క్షమ దేశ్ పాండే,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ హనుమకొండ,వరంగల్ జిల్లా జడ్జి సాయి కుమార్,ప్రత్యేక ఆత్మీయ అతిథిగా డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు.జిల్లా జడ్జి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కల్గిన బాలబాలికలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని మానసిక దివ్యాంగులు అయిన చిన్నారులకు ఎలాంటి అవసరాలు ఉన్నా వారికి ఎల్లపుడూ అందుబాటులో ఉంటామన్నారు.వారి గుర్తింపు కార్డులు,పెన్షన్ కార్డుల ప్రక్రియ సులభతరం చేయాలని కలెక్టర్ కు,సంబంధింత అధికారులకు డి.ఎల్,ఎస్.ఏ తరపున లెటర్ పెడతామని తెలిపారు.అతిథులు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని దివ్యాంగుల సంస్థలన్ని నేడు ఒక వేదిక పైకి వచ్చి వారి సమస్యలు వివరించినప్పుడు ఫలితాలు బాగుంటాయని,వారికి ఓర్పుతో విద్యని నేర్పుతూ మానసిక పరిపక్వత వచ్చేలా కృషి చేస్తున్న సంస్థలని అభినందించారు.దివ్యాంగుల సేవ దైవసేవ అని ప్రతి ఒక్కరూ ప్రేమతో వారికి సహాయ సహకారాలు అందించాలని వారికి అందరిలా అన్నీ హక్కులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఆడి,పాడి అలరించారు. జిల్లా జడ్జిగారు రమేష్ బాబు,జడ్జి క్షమా దేశ్ పాండే,జడ్జి సాయి కుమార్,డాక్టర్ అనితా రెడ్డి,అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ మదన్ కుమార్, అశోక్ రెడ్డి,సుచరిత,వసుధ, హరిత,రాజేందర్ రెడ్డి,డాక్టర్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి



**కల్వకుర్తి, డిసెంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మండల పరిధిలోని తర్ణికల్ గ్రామంలో నందిని అనే మహిళ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేరింది. వైద్యులు మంగళవారం రాత్రి 9:20 నిమిషాలకు ఆమెను నాగర్ కర్నూల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.వంగూరు అంబులెన్స్ 108 సిబ్బంది పైలట్ శ్రీశైలం, ఈఎంటి వెంకటేష్ కలిసి ఆమెను నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గ మధ్యలో తాండూర్ దగ్గర పురిటి నొప్పులు అధికం కావడంతో ఆమెకు నార్మల్ డెలివరీ నిర్వహించారు. నందిని పాండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి, బిడ్డను నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంబులెన్స్ సిబ్బందిని కుటుంబ సభ్యులు, జిల్లా ఈఎంఈ శ్రీనివాస్, ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ అందర్నీ అభినందించారు.

# డీఈఓ రమేష్ కుమార్‌కు సన్మానం

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం బదిలీపై వచ్చిన డీఈఓ రమేష్ కుమార్‌ను అతని చాంబర్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ.నిరంజన్, బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దన్ని జ్ అరవింద్ చారి కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థలపై పలు సూచనలు చేసినట్లు తెలిపారు.

# యువవికాస ప్రజా విజయోత్సవ బహిరంగ సభలో సుంకిరెడ్డి








**పెద్దపల్లి, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్ ప్రెస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువ వికాస ప్రజా విజయోత్సవ బహిరంగ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) తరపున స్టాల్స్ ప్రదర్శనలో టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఇతర ప్రాంగణాల్లోని వివిధ రకాల స్టాల్స్ ప్రదర్శనలను కూడా పరిశీలించారు. కార్యక్రమం సందర్భంగా, యువతకు సంబంధించిన స్కిల్ డెవలప్‌మెంట్ మరియు నైపుణ్యాల అభివృద్ధి గురించి వివరించారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన ఊచకోతపై బీజేపీ నిరసన...



**ఇందిరాపార్క్, డిసెంబర్ 4(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బంగ్లాదేశ్‌లో హిందువుల ఊచకోత మరియు ఇస్కాన్ దేవాలయం స్వామి చిన్మయానంద అరెస్ట్ కు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ జైంట్ కన్వీనియం చేసింది. ఎడెల్లి అజయ్ కుమార్, కెంచె చంద్రశేఖర్, కేసరి నర్సింగరావు, శ్యామ్ రాజ్, రామ్ రమేష్, కృష్ణ కుమార్, మూల్ రవీందర్ గౌడ్, క్షీర సాగర్, శ్రీకాంత్, అచ్చిని రమేష్, అరవింద్, ప్రవీణ్, ఎడెల్లి బాలు, రాంరెడ్డి, ముఖేష్ గౌడ్ ఉన్నారు.